881) పాడి

ప॥ ఒక్కడే ఏకాంగ వీరుడుర్వికి దైవమౌనా । యెక్కడా హనుమంతుని కెదురా లోకము ॥

చ॥ ముందట నేలే పట్టమునకు బ్రహ్మయినాడు । అందరు దైత్యులచంపి హరిపేరైనాడు ।

********************************************************************************



********************************************************************************

అంది రుద్రవీర్యము తానై హరుడైనాడు । యెందునా హనుమంతుని కెదురా లోకము ॥

చ॥ చుక్కలు మోవపెరిగి సూర్యుడు తానైనాడు । చిక్కు పాతాళము దూరి శేషుడైనాడు ।
గక్కన వాయుజుడై జగత్ప్రాణుడైనాడు । ఎక్కువ హనుమంతుని కెదురా లోకము ॥

చ॥ జలధి పుటమెగసి చంద్రుడు తానైనాడు । చెలగి మేరువుపొంత సింహమైనాడు ।
బలిమి శ్రీవేంకటేశు బంటై మంగాంబుధి । ఇల ఈ హనుమంతుని కెదురా లోకము ॥